RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## గ్రామపంచాయతీ ఆవరణలో ఘనంగా వడ్డేఓబన్న జయంతి వేడుకలు

సర్పంచ్.బుస్కలిసావిత్రమ్మ.ప్రజా గొంతుక జిల్లాస్టాప్ రిపోర్టర్ ఎద్దులదేవేందర్ రెడ్డి జోగులంబ గద్వాలవడ్డే ఓబన్న జయంతిని ప్రభుత్వంప్రతిసంవత్సరంజనవరి11నరాష్ట్రపండుగగాప్రకటించినందునఅందులోభాగంగానేఆదివారంజోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలంచాగాపురంగ్రామపంచాయతీఆవరణనందుసర్పంచ్,బుస్కలిసావిత్రమ్మఆధ్వర్యంలో వార్డుసభ్యులువడ్డేఓబన్నచిత్రపటానికిపూలమాలలు వేసిఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బిసావిత్రమ్మ,మాట్లాడుతూ 1807 జనవరి11న కర్నూలుజిల్లారేనాడప్రాంతంలో జన్మించిన వడ్డేఓబన్నబ్రిటిష్,వారికి వ్యతిరేకంగాపోరాడినతొలిస్వాతంత్రసమరయోధుడిగా మరియు ఉయ్యాలవాడనరసింహారెడ్డిసైన్యాధ్యక్షుడుగా ఆయనకుచరిత్రఉందని వడ్డే ఓబన్న వీరత్వానికి ప్రతీక అని వడ్డెర జాతికి గర్వకారణమనిసర్పంచ్ బిసావిత్రమ్మగ్రామప్రజలకు తెలియజేశారు.ఈకార్యక్రమంలోఎంపీటీసీ మాజీ సభ్యులు సీకే రాముడుకే.నరసింహులుకాంగ్రెస్,పార్టీమండల మైనార్టీ అధ్యక్షులుఅల్లా బకాష్, రిపోర్టర్స్ తిమ్మ గురుడు దేవేందర్ రెడ్డి గ్రామపంచాయతీవార్డుసభ్యులు,వడ్డెరకులసోదరులుకృషియువజన సంఘంసభ్యులుగ్రామపంచాయతీ పారిశుద్ధ్య కమిటీ సిబ్బంది గ్రామ ప్రజలుతదితరులుపాల్గొన్నారు.

## ఒడ్డెర ఓబన్న 139 జయంతి వేడుకలు .

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 11 జనవరి 2026. వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణం పాఖాలరోడ్ లోగల , ఒడ్డెర ఓబన్న విగ్రహానికి 139,జయంతి వేడుకలు సందర్భంగా వరంగల్ జిల్లా ఓబీసీ చైర్మన్ ఓర్సు తిరుపతి ఆధ్వర్యంలో , ఓబన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ కోదండరాం పాల్గొని ఓబన్న విగ్రహానికి పూలమాల అందజేశారు. అనంతరం కోదండరాం మాట్లాడుతూ ఓబన్న చేసిన త్యాగాలు, సమాజ అభివృద్ధికి అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. వరంగల్ ఓబీసీ చైర్మన్ ఓర్సు తిరుపతి మాట్లాడుతూ ఒడ్డెర కులాలను ఎస్సీ ,ఎస్టీ జాబితాలో చేర్చాలని రోడ్లు , భవనాలు నిర్మించాలన్న ప్రాజెక్టులు కట్టాలన్న ఒడ్డెర కులాలే ఉంటాయని , చట్టసభల్లో స్థానం కల్పించాలని తెలియజేశారు.

## గర్భిణిని ఆస్పత్రికితరలిస్తుండగా108 అంబులెన్సులో నే ప్రసవించింది

తల్లి బిడ్డ క్షేమము, అంబులెన్స్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపిన బంధువులు,ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ పురిటి నొప్పులతో బాధపడుతున్న ఓగర్భిణిని ఆస్పత్రికి తరలిస్తుండగా 108 అంబులెన్సులో నే ప్రసవించింది. వివరాలు... తిరుమలగిరి మండలం అదే ప్రాంతానికి చెందిన గర్భిణి ఎస్ శైలజ (32) ఆదివారం తెల్లవారుజాము 3:35 గంటలకు పురిటి నొప్పులు మొదలయ్యాయి. దీంతో కుటుంబ సభ్యుల నుంచి సమాచారం అందుకున్న 108



సిబ్బంది సకాలంలో ఆ గ్రామానికి చేరుకుని గర్భిణిని తీసుకుని సూర్యాపేట జిల్లా ప్రభుత్వం ఆస్పత్రికి బయల్దేరారు. మార్గమధ్యంలో పర్సపెల్లి స్టేజి వద్దకు చేరుకోగానే నొప్పులు తీవ్రం కావడంతో వాహనాన్ని రోడ్డు పక్కన ఆపి ఈఎంటీ కే. వీరకుమార్ పైలెట్ బి. నరేష్ సాయంతో చేశారు. పండంటి మగబిడ్డకు శైలజ జన్మనిచ్చింది. అనంతరం తల్లీబిడ్డను సూర్యాపేట ఏరియా ఆస్పత్రికి చేర్చారు. తల్లీబిడ్డ ప్రాణాలను కాపాడిన 108 సిబ్బందికి ఈ సందర్భంగా శైలజ భర్త కోటిలింగం , కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.




## హుజూర్ నగర్ లో మన శంకర వరప్రసాద్ విడుదల సంబరాలు

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ అఖిల భారత చిరంజీవి యువత అధ్యక్షులు రవణం స్వామినాయుడు ఆదేశాల మేరకు హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో మెగా అభిమానుల సమావేశం జరిగింది ఈ సందర్భంగా మన శంకర వరప్రసాద్ సినిమా పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.అంనంతరం మెగా అభిమాన సంఘాల నాయకులు సైదులు యాదవ్, హాసన్ మియా, శీలం నాగరాజు లు మాట్లాడుతూ సోమవారం ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా విడుదల అవుతున్న మెగాస్టార్ చిరంజీవి మన శంకర వరప్రసాద్ సినిమా ఘన విజయం సాధిస్తుందని,చిరంజీవి సినిమా సంక్రాంతికి విడుదల కావడం పండగ ను రెట్టింపు చేస్తుందన్నారు.ఈ సినిమా కోసం మెగా అభిమానులతో పాటు సినీ అభిమానులందరూ ఎదురు చూస్తున్నారని తెలిపారు.సమావేశం అనంతరం మెగా అభిమానులు పట్టణంలో రాలీ నిర్వహించారు ఈ కార్యక్రమం లో మెగా అభిమానులు భాస్కర్, శివ,నాగరాజు, మహేష్, ఉదయ్ పవన్,చిరంజీవి, ఆకాష్, రాంబాబు, విజయ్, సత్యం, అల్లవుద్దిన్,పలువురు అభిమానులు పాల్గొన్నారు



## చల్లా లక్ష్మీ కాంత్, శృతి దంపతుల

### ఆధ్వర్యంలో కూడారై పాయసం అందజేత

ప్రజా గొంతుక న్యూస్,(జనవరి11) సూర్యాపేట: ధనుర్మాసాన్ని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీ వేదాంత భజన మందిరంలో ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంకు చెందిన జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్ ఆధ్వర్యంలో శృతి దంపతులు కూడారై ఉత్సవంలో భాగంగా భక్తులందరికీ ఉచితంగా తమ స్వహస్తాలతో పాయసాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మందిర అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు, మందిర ప్రధానార్చకులు ధరూరి సింగరాచార్యులు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా చల్లా లక్ష్మీకాంత్,శృతి దంపతులు భక్తులకు ఉచితంగా కుడారైపాయసాన్ని అందచేయడం అభినందనీయమన్నారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కరుణాకటాక్షాలు వారి కుటుంబం పై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా స్వామివారి శేష వస్త్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మందిర ప్రధాన కార్యదర్శి నకరికంటి రాజశేఖర్ కోశాధికారి సోమ అశోక్,మందిర సహాయ అర్చకులు ధరూరీ రాఘవ చార్యులు,సోమా సుమన్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## దేవేందర్ నగర్ కాలనీ ఫేస్1నూతన అధ్యక్షులుగా దయ్యాలమహేష్

అభినందించిన మాజీ మేయర్ అజయ్ యాదవ్మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి ఆదివారం బోడుప్పల్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలో దేవేందర్ నగర్ కాలనీ ఫేస్ 1 అధ్యక్ష ఎలక్షన్లు 13వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జెన్న రాజు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలో అధ్యక్షులుగా ముగ్గురు పోటీ పడగా దేవేందర్ నగర్ కాలనీ ఫేస్ 1 కాలనీవాసులందరూ దయ్యాల మహేష్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా దయ్యాల మహేష్ మాట్లాడుతూ నన్ను నమ్మి కాలనీవాసులు ఎన్నుకున్నందుకు కాలనీవాసులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నన్ను నమ్మి గెలిపించిన ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో ఉండి ప్రజలకు వాటితోటి సంబంధం లేకుండాఎలాంటి సమస్యలు వచ్చినా నా దృష్టికి తీసుకువస్తే సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ శాలువ తో సత్కరించి అభినందనలు తెలియజేయడం జరిగినది. అనంతరం అజయ్ మాట్లాడుతూ కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకు వస్తే అధికారులతో సంప్రదించి మీ సమస్యలను పరిష్కారం అయ్యే దిశగా పనిచేస్తానని, కాలనీ వాసులు అందరూ కలిసిమెలిసి ఉండాలని తెలిపారు కాలనీ అభివృద్ధికి అందరూ ఒకరికొకారు సహకరించుకుంటూ ముందుకు తీసుకు పోయే ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు ధర్మయ్య, తొంట నరసమ్మ, మాల్ల కృష్ణ , బండ బీరయ్య, జోగు మల్లయ్య ,సిద్ధి లింగం, బొమ్మరి మధు, బండ సైదులు, జోగు సుధాకర్, కాటం స్వామి, స్థానిక శశి, నకిర్త సోమయ్య, దేవరాజు, అంజయ్య, నత్తి నరసింహ, శ్రీశైలం , బడికే రవి, జోగు భాస్కర్ , మహంకాళి, వాసుర్ యాదగిరి, యాకన్న , బీరప్ప, తుప్పత్తి ఐలయ్య , చిత్రకుమార్ కాలనీవాసులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు




## విశ్వకర్మ కాలనీలో ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు అందజేత

కుత్బుల్లాపూర్ జనవరి 11 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం విశ్వకర్మ కాలనీ సూరారం డివిజన్ లో సంక్రాంతి పండుగ సందర్భంగా కాలనీలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన మహిళలకు వరుసగా నాల్గు బహుమతులు అందజేశారు.అలాగే పోటీలో పాల్గొన్న మహిళలకు, పొదుపు సంఘాల మహిళలకు పెద్ద ఎత్తున చీరలు పంపిణీ చేసారు.అధ్యక్షులు కే శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సదానందం,ఈ నరసింహ, టిఆర్ఎస్ కాలనీ అధ్యక్షులు ఎస్ జీవన్ రెడ్డి, సమ్మిరెడ్డి, కృష్ణమాచారి, పెంటచారి, లక్ష్మణ చారి, జిలాని, కిరణ్, మురళి, శ్యామ్, చంటి, ఘణి, లత,రజిత ముగ్గుల పోటీలో అత్యధికంగా మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఇలాంటి ఎన్నో సామాజిక సాంస్కృతిక కార్యక్రమాలు ఎప్పుడు నిర్వహిస్తానని కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్నా మాకు తెలియజేస్తే వెంటనే సమస్య పరిష్కరిస్తామని వివరించారు.



## మెట్రో దినపత్రిక 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ను

ఆవిష్కరించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిప్రజా గొంతుక న్యూస్, (జనవరి 11)సూర్యాపేట: ప్రజా సమస్యలను వెలికితీయడంలో దినపత్రికల పాత్ర కీలకమని జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజల మధ్య వారధిగా ఉంటూ నిజాలను నిర్భయంగా వార్తలు వ్రాసి రచనా శైలిని పెంపొందించుకోవాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ లో ఆదివారం మెట్రో దినపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఉయ్యాల నరసయ్యతో కలిసి 2026 మెట్రో దినపత్రిక నూతన సంవత్సరం క్యాలెండర్ ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. గత 27 సంవత్సరాలుగా మెట్రో దినపత్రిక పాఠకుల ఆదర అభిమానాన్ని పొందడం హర్షణీయమన్నారు. ఇదే ఒరవడితో పత్రిక మరింతగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మెట్రో దినపత్రిక పేద ప్రజల పక్షాన పని చేసి ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆయుబ్ ఖాన్, మాజీ కౌన్సిలర్ రాపర్తి శ్రీనివాస్ గౌడ్, లింగమంతుల దేవస్థానం చైర్మన్ పోలెబోయిన నరసయ్య యాదవ్, కాంగ్రెస్ నాయకులు పందిరి మల్లేష్ గౌడ్,మాజీ ఎంపిటిసి రాపర్తి శ్రీనివాస్ గౌడ్,జేర్రిపోతుల సందీప్ గౌడ్, చింత వెంకన్న, మధుకర్ రెడ్డి, జర్నలిస్టులు బచ్చు పురుషోత్తం, తండు వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ నగరంలో 50 స్థానాల్లో జనసేన జెండా ఎగురుతుంది ధీమా వ్యక్తం

జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లచెరువు నరేందర్ గౌడ్ పిలుపు. ప్రజా గొంతుక న్యూస్ 11 01 2026 మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం కేంద్రంలోవిలేకరుల సమావేశంలోహైదరాబాద్ నగరంలో రాబోయే కార్పొరేట్ ఎలక్షన్లలో జనసేన జెండా 50 స్థానాల్లో గెలుస్తాదని జనసేన పార్టీ తెలంగాణ ప్రధాన కార్యదర్శి నాలా చెరువు నరేందర్ గౌడ్ పిలుపునిచ్చాడు, పవన్ కళ్యాణ్ సిద్ధాంతం దోచుకో దంచుకో పంచుకో, వ్యతిరేకంగా ప్రజా శివని లక్ష్యంగా జనసేన




పనిచేస్తుందని, పేద ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటామని జనసేన తెలంగాణ ప్రధాన కార్యదర్శి నరేందర్ గౌడ్ తెలియజేసశారు కాళీమాత గుడిని సందర్శించడానికి పవన్ కళ్యాణ్ వస్తున్నారు అందరూ పార్టీలకతీతంగా రావాలని పిలుపునిచ్చారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం12 జనవరి2026




## జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించిన రాజనాల శ్రీహరి

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాధె నవీన్):వరంగల్ తూర్పు నియోజకవర్గంలో రంగశాయిపేటలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ నందు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా వాలీబాల్ జిల్లా స్థాయి పోటీలను 2026 ప్రారంభించిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీవారు టాస్ ఏసి పోటీలను ప్రారంభించి క్రీడాకారులతో కరచారం చేసి క్రీడాకారులకు బెస్ట్ ఆఫ్ లక్ చెప్పి నిర్వాహకులను అభినందించిన రాజనాల శ్రీహరి ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక ప్రసాద్ పోటీల నిర్వహకులు సి తరుణ్,పి సందీప్ డి కిషోర్,ఆర్కె దిలీప్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల్) యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రోజు చౌటుప్పల్ మండల్ కేంద్రంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు నూతన క్యాలెండర్ ఆవిష్కరణ రాష్ట్ర ఉపాధ్యక్షులు యమల అప్పల రెడ్డి. యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవ అధ్యక్షులు బొమ్మగాని గణేష్ ,జిల్లా అధ్యక్షుడు భోగచంద్రశేఖర్ జిల్లా ప్రధాన కార్యదర్శి హరి రెడ్డి . కోశాధికారి తునికి దశరథ, ఉపాధ్యక్షులు ఎర్రోజు యజ్ఞమాచారి చే ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు తోర్పునూరి సాయిలు గౌడ్, ప్రధాన కార్యదర్శి సుక్క స్వామి,సహాయ కార్యదర్శి రోషణగారి రాఘవేంద్ర గౌడ్. చింతల గణేష్. భారత మధు, భీమనపల్లిబలరాం,చలమందారెడ్డి, శివ,వెంకటేష్,శివ చారి,రమేష్ తదితరులు పాల్గొన్నారు




## ఈ వ్యర్థాల శుభ్రత కార్యక్రమాన్నిప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్ ప్రజా గొంతుక ప్రతినిధి ఉప్పల్ నియోజకవర్గంలో కొత్తగా ఏర్పడిన నాచారం డివిజన్ నందు జిహెచ్ఎంసి కొత్తగా ఏర్పాటు చేసిన ఈ వ్యర్థాల శుభ్రతకు సంబంధించిన కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ్యులు బండారు లక్ష్మారెడ్డి తోటి కార్పొరేటర్లతో కలిపి ఈ వ్యర్థాల శుభ్రత కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తడి చెత్త పొడి చెత్త ఏ విధంగా వేరు చేస్తామో అలాగే మన కరెంటు కు సంబంధించినటువంటి ఇంటి వస్తువులు గాని వారానికి ఒకరోజు ఒక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఆరోజు అవి మాత్రమే ఇచ్చే విధంగా ప్రజలందరూ సన్నాహం అవ్వాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు శాంతి జైన్ శేఖర్ భవాని నగర్ ప్రెసిడెంట్ మోహన్ రెడ్డి అలాగే కాలనీవాసులు ఇంకా ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది సూపర్వైజర్ యాకస్వామి ,శ్యామల తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా వడ్డెర ఓబన్న జయంతి



గద్వాల జిల్లా కేంద్రంలో కృష్ణారెడ్డి బంగ్లా దగ్గర జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కృష్ణారెడ్డి బంగ్లా దగ్గర ఉన్న వడ్డెర వీధి కమిటీ హాల్ లో వడ్డెర ఓబన్న జయంతి 219 వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. వడ్డెర ఓబన్న గారిని ఆదర్శంగా తీసుకొని మన ఆశయాలు లక్ష్యాలను నెరవే ర్చుకొని ముందుకెళ్లాలని వడ్డెర కుల బంధువులందరికీ ఈ సందర్భంగా తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో వడ్డెర కుల బంధువులందరూ పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్ కార్యక్రమం.



శివంపేట ప్రజా గొంతుక న్యూస్,జనవరి 11: మెదక్ జిల్లా.శివంపేట మండలం, దొంతి గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు గ్రామంలో పారిశుద్ధ్యన్ని మెరుగుపరచడం ప్రజలలో పరిశుభ్రత పై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ నీరుడి మౌనిక మురళీకృష్ణ, ఉప సర్పంచ్ భవనగారి శ్రీనివాస్, మరియు గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యులు చుక్కా దయానంద్, దండ్ల నర్సింలు, వడ్ల శ్రీకాంత్,మొగుడంపల్లి ఆనంద్ గుప్తా స్వయంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పిట్ల శ్రావణ్, చిన్నగారి మహేష్, గోపాల్, మర్రి రవి, గోషిక స్వామి, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## సభను విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు



వలిగొండ జనవరి 11 ప్రజా గొంతుక ప్రతినిధి సూర్యాపేటలో శనివారం జరిగిన తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ బహిరంగ సభను విజయవంతం చేసిన ఉద్యమకారులందరికి టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ కృతజ్ఞతలు తెలిపారు వివిధ జిల్లాల నుండి అధిక సంఖ్యలో ఉద్యమకారులు హాజరు కావడం పట్ల ప్రతి ఒక్క ఉద్యమకారుడికి శుభాకాంక్షలు తెలిపారు



## పోత్కపల్లిలో మానవత్వం చాటుకున్న ఆటోడ్రైవర్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం పోత్కపల్లిలో ఒక ఆటో డ్రైవర్ మానవత్వాన్ని చాటుతూ అందరి మనసులు గెలుచుకున్నాడు. మందమరి నుంచి సింగరేణి ట్రైన్‌లో ప్రయాణించి మధ్యాహ్నం మూడు గంటల సమయంలో పోత్కపల్లి రైల్వే స్టేషన్ వద్ద దిగిన తిరుపతి, రమ్య అనే ఇద్దరు ప్రయాణికులు ఆటోలో ఇందుర్తి గ్రామానికి వెళ్లారు. ఈ ప్రయాణంలో వారు విలువైన బ్యాగును ఆటోలోనే మర్చిపోయారు. విషయం గ్రహించిన వారు వెంటనే గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ గట్టు శీనన్నను సంప్రదించగా, ఆయన ఆటో యూనియన్ అధ్యక్షులు రంగు ఆనంద్ గౌడ్‌కు సమాచారం అందించారు. ఆయన వెంటనే స్పందించి ఆటోల తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో పోత్కపల్లి గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ శర్కు శేఖర్ ఆటోలో బ్యాగు ఉన్నట్లు గుర్తించారు. ప్రయాణికులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి బ్యాగును స్వీకరించారు. బ్యాగులో నాలుగు తులాల బంగారం, రూ.5,000 నగదు ఉండటం విశేషం. ఎలాంటి స్వార్థం లేకుండా విలువైన వస్తువులను యజమానులకు అప్పగించిన శర్కు శేఖర్ నిజాయితీకి ఆటో యూనియన్ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.



## సంక్రాంతి సకల కలల క్రాంతి పురస్కార ముగింపు కార్యక్రమంలో రాజనాల శ్రీహరి

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాధె నవీన్):వరంగల్ తూర్పు నియోజకవర్గం లో పోతన నగర్ ఆడిటోరియం తెలంగాణ భాషా సంస్కృతికి శాఖ సౌజన్యంలో జబీ కల్చర్ ఆర్ట్స్ సొసైటీ నిర్వాకులు జడల శివ హరిత ఆధ్వర్యంలో వరంగల్ సంక్రాంతి సకల కలల క్రాంతి పురస్కారం 2026 ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి జ్యోతి ప్రజ్వల చేసి అనంతరం విజేత కళాకారులకు బహుమతులు అందజేశారు అనంతరం రాజనాల శ్రీవారి మాట్లాడుతూ...జడల శివ హరిత దంపతులను గత 30 సంవత్సరాల గా జె బి ఆర్ట్స్ సొసైటీ ద్వారా ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలు కళాకారులను వెలిగి తీశారని రాజనాల కొని ఆడారు.ఈ కార్యక్రమంలో మర్రి పెల్లి రవి ఆడెపు రవీందర్ చిప్ప వెంకటేశ్వర్లు సింగర్ రాము శ్రీనివాసు హరినాథ్ హరిప్రియ తో పాటు వందల కళాకారులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామశాఖ ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల్)చౌటుప్పల్ మండలం ఎనగండి తండ గ్రామశాఖ నూతన కార్యవర్గమును ఆదివారం ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా కరంటోతు నీలు నాయక్,ఉపాధ్యక్షుడిగా పానుగోతు సక్కు నాయక్,నాను నాయక్,మహేష్ నాయక్,ప్రధాన కార్యదర్శిగా పానుగోతు కిరణ్ కుమార్,కోశాధికారి గా పానుగోతు గణేష్,కార్యదర్శి గా లచ్చు నాయక్ లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నీలు నాయక్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించినా గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఓదెల మల్లన్న ఆలయంలో భక్తుల రద్దీ, ఆధ్యాత్మిక సందడి






ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుంచే వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడుతూ భక్తి శ్రద్ధలు వెల్లివిరిశాయి. భక్తులు స్వామివారికి బోనాలు, పట్నాలు సమర్పించి తమ మొక్కులను భక్తిపూర్వకంగా చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ సమీపంలోని మదన పోచమ్మ తల్లిని దర్శించి బోనం సమర్పించారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హారతులతో ఆలయ ప్రాంగణం భక్తి నినాదాలతో మార్మోగింది. ఆలయ అధికారులు ముందస్తుగా ఏర్పాట్లు చేయడంతో దర్శనానికి ఎలాంటి అంతరాయం కలగకుండా క్యూలైన్లు, తాగునీరు, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచారు. పోలీసు శాఖ సహకారంతో ట్రాఫిక్ నియంత్రణ చేపట్టారు. భక్తుల రద్దీ ఉన్నప్పటికీ ప్రశాంత వాతావరణంలో దర్శన కార్యక్రమాలు కొనసాగాయి. ఈ సందర్భంగా పలువురు భక్తులు ఆలయ కమిటీకి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# సిపిఐ 100 వసంతాల ముగింపు సభకు పెద్దఎత్తున తరలిరండి.



ఎమ్మెల్సి నెల్లికంటి సత్యం ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల్ )సిపిఐ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాల సందర్భంగా ఈ నెల 18 న ఖమ్మం నగరంలో 5లక్షల మందితో నిర్వహించే "భారీ బహిరంగ సభ"కు అన్నివర్గాల ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు.ఆదివారం నాడు సిపిఐ కార్యాలయంలో జరిగి సమావేశశీలో ఆయన మాట్లాడుతూ జనవరి 18న ఖమ్మం నగరంలో పెద్ద ఎత్తున అఖిలభారత స్థాయి 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాలను నిర్వహిస్తున్నామని ఈ సభ విజయవంతం కోసం ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా మూడు బస్సు జాతాలు నిర్వహించి విస్తృత ప్రచారం నిర్వహించామని, ఈ బహిరంగసభ కు 40 దేశాల ప్రతినిధులు హాజరవుతారని, వంద సంవత్సరాల త్యాగాల చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అని బ్రిటిష్ పరాయి పాలనకు వ్యతిరేకంగా సాగిన భారత స్వాతంత్రోద్యమంలో అనేక నిషేధాజ్ఞలు ఎదుర్కొని స్వాతంత్రం మా జన్మహక్కని అనేకమంది వీరులను దేశం కోసం అర్పించిన సిపిఐ పార్టీ ఈ దేశంలో ప్రజా ఉద్యమాలలో అనేక త్యాగాలు చేసిందని, పేద ప్రజల హక్కుల కొరకై వారి గొంతుగా నిలబడ్డ సిపిఐ పార్టీ ఈ దేశంలో అట్టడుగు వర్గాల ప్రజల తరపున, దోపిడి, పెట్టుబడిదారుల వర్గాల ప్రయోజనం చేకూర్చే ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించిందని. ఈ శతాబ్ద కాలంలో ఎన్నో పోరాటాలు ఎన్నెన్నో త్యాగాలు ఎంతోమంది రక్తతర్పణతో ఎన్నో విజయాలు సాధించి భారత దేశ రాజకీయ చరిత్రలో సిపిఐ తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని వారు పేర్కొన్నారు. ఈ తరుణంలో నిర్వహించే సిపిఐ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాలకు ప్రజలు, శ్రేయోభిలాషులు అన్ని వర్గాల వారు సహకరించి విజయవంతం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు., ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య,పల్లె శేఖర్ రెడ్డి, జిల్లా సమితి సభ్యులు దుబ్బాక భాస్కర్, మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, ఉడుత రామలింగం,పిల్లి శంకర్,టంగుటూరు రాములు,బద్దుల సుదాకర్,దాసరి మనోహర్ పాల్గొన్నారు



# 33 వ వార్డు బిఆర్ఎస్ ఇంచార్జీ మీలా వంశీ స్వాతి ఆధ్వర్యంలో

ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు ప్రజా గొంతుక న్యూస్, (జనవరి 11)సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని విద్యానగర్, శ్రీరాం నగర్ నందు 33 వ వార్డు బిఆర్ఎస్ ఇంచార్జీ మీలా వంశీ స్వాతి ఆధ్వర్యంలో ముందస్తుగా ఆదివారం సంక్రాంతి ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ముగ్గుల పోటీలలో వందమంది కాలనీవాసులు పాల్గొన్నారని, ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేసినట్లు తెలిపారు. ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలకు ఉత్సాహంగా ముగ్గులు వేయుటకు ఉచితంగా రంగులు అందజేసినట్లు తెలిపారు. ఈ వార్డులో మన సంస్కృతి సాంప్రదాయాలు భవిష్యత్ తరాలకు ప్రతి ఒక్కరు కొనసాగించేలా గణేష్ నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ ఉత్సవాలు, హోలీ, భోగి, ముగ్గుల పోటీలు ఎన్నో సంవత్సరాల నుంచి ఆధ్యాత్మికంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వచ్చే మున్సిపాలిటీ ఎన్నికల్లో మాజీమంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జి, జగదీష్ రెడ్డి ఆశీస్సులతో 33 వ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేస్తున్నట్లు తమను ఆశీర్వదించి గెలిపించాలని వార్డు ప్రజలను వారు కోరారు.



# ఘనంగా దిద్దుపూడి గ్రామంలో సంక్రాంతి సంబరాలు:

సత్తుపల్లి,జనవరి 11 ప్రజా గొంతుకు న్యూస్:దుద్దెపూడి గ్రామంలో సంక్రాంతి సంబరాలు దుద్దెపూడి సర్పంచ్ మోరంపూడి అనసూయ, కుమారుడు మోరంపూడి శ్రీదర్ బాబు ఉప సర్పంచ్. ఆద్వర్యంలో సంక్రాంతి సంబరాలు జరుగుతున్నాయి. ఈ సంక్రాంతి సంబరాలలో దుద్దెపూడి గ్రామ ప్రజలు పిల్లలు ,పెద్దలు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఈ సంబరాల్లో మహిళలకు ముగ్గుల పోటీలు, పిల్లల పెద్దలకు కబడ్డీ పోటీలు, స్త్రీల, పురుషులకు బెలూన్ వాక్ పోటీలు , 100 మీటర్ల పరుగు పందెం పోటీలు జరుగుతాయి, ఈ రోజు ముగ్గుల పోటీలు,మరియు బెలూన్ వాక్ జరుగుతుండగా రేపు, ఎల్లుండి కబడ్డీ పోటీలు, పరుగు పందెం పోటీలు జరగనున్నాయి.ఈ సంబరాలలో ఇప్పటికే సంక్రాంతి పండుగకు దూర ప్రాంతాల నుండి గ్రామానికి వచ్చిన వారంతా ఈ సంక్రాంతి సంబరాలలో సంతోషంతో పాల్గొంటు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎప్పుడు ఇలాంటి సంక్రాంతి సంబరాలు జరగలేదు ఇప్పుడే క్రొత్తగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో జరుగుతుండగా దుద్ధేపూడి గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువతీ, యునకులు, పిల్లలు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం ప్రారంభమైంది ..మాజీ ఎమ్మెల్యే సండ్ర పిలుపు ....

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు బిఆర్ఎస్ పార్టీకి పూర్వవైభవం ప్రారంభమైందని, భవిష్యత్తులో సాధించబోయే అఖండ విజయాలకు సత్తుపల్లి గడ్డ ఒక పునాది వేసిందని సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సండ్ర వెంకట వీరయ్య పేర్కొన్నారు. తెలంగాణ సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ శ్రేణుల్లో వెయ్యి ఏనుగుల బలాన్ని ఇచ్చిందని చెప్పారు.సత్తుపల్లి గడ్డ లో గులాబీ జెండా మళ్లీ రెపరెపలాడుతుందని ధీమా వ్యక్తం చేశారు.మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు అధ్యక్షతన తల్లాడ మండలం నరసరావుపేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో నూతనంగా ఎన్నికైన ఉపసర్పంచ్ శనక్కాయల సత్యనారాయణను మరియు వార్డు సభ్యులను ఆదివారం ఏర్పాటు చేసిన అభినందన సభలో ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పాల్గొని వారిని ఘనంగా సత్కరించారు. అంతకుముందు బిఆర్ఎస్ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో భారీ బైకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ పార్టీ చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని ప్రజలు అత్యధిక మెజార్టీతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు పట్టం కట్టారని పదేళ్ల పాలనలో కేసీఆర్ ఎప్పుడు ప్రజలను మోసం చేయలేదని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన రెడ్డి,దుగ్గిదేవర వెంకటలాల్,మువ్వ మురళి,పట్టణ యువజన నాయకులు జి.వి.ఆర్,నూతన సర్పంచులు,వార్డ్ మెంబర్లు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ఓసి సింహగర్జనసభకుబయలుదేరిన పత్తిపాక రెడ్డి సంఘం సభ్యులు

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (జనవరి11) :హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామం నుండి హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో జరిగే ఓసి సింహ గర్జన భారీ బహిరంగ సభకు పత్తిపాక రెడ్డి సంఘం సభ్యులు అధిక సంఖ్యలో బయలుదేరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించాలని పత్తిపాక రెడ్డి సంఘం నాయకులు తెలిపారు.

# విజయవంతమైన ఉచిత మెగా వైద్య శిభిరం







ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండల పరిధిలో గల ( బుచ్చిరెడ్డిపాలెం )నక్కలగరువు గ్రామపంచాయతీ ఆఫీసు నందు ఖమ్మం పట్టణంలోని ప్రముఖ ఆర్క హాస్పిటల్స్ వారు ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ను నిర్వహించారు.ఈ హెల్త్ క్యాంప్ నందు చెవి, ముక్కు,గొంతు సమస్యలతో పాటు బిపి,షుగర్, వైరల్ ఫీవర్, టిబి, అస్తమా, దగ్గు, తల నొప్పి, కీళ్ల నొప్పులు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, కీళ్ళవాతం, మొదలగు దీర్ఘకాలికా వ్యాధులకు ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహించి. వారికి ఉచితంగా మందులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకున్నారు.ఈ క్యాంపు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ రంగా హనుమంతురావు కృష్ణాపురం మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు గ్రామ సర్పంచ్ సంపశాల రామకృష్ణ ఉప సర్పంచ్ దేవిశెట్టి.. గ్రామ కార్యదర్శి ఎస్.కె హిమాం వలి వార్డు సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




# సంస్కృతిసాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి

టిఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ ప్రజా గొంతుక న్యూస్, (జనవరి 11)సూర్యాపేట:సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ వట్టే జానయ్య యాదవ్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం సద్దల చెరువు సమీపంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో అగ్రవర్ణాల పాలన అగమ్య గోచరంగా ఉంది అని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు అందరూ ఏకం కావాలని అన్నారు.టిఆర్పీ రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్న సారధ్యంలో భవిష్యత్తులో రాజ్యాధికార పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 97% శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఉన్నారని 3% శాతం ఉన్న అగ్ర వర్ణాలను గద్దె దించే సమయం ఆసన్నమైందని అన్నారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలను పోటీలో నిలబెట్టి గెలిపించుకుంటామని అన్నారు.కుల మతాలకు సంబంధం లేకుండా ముగ్గుల పోటీలకు మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొనడం హర్షణీయమన్నారు. సూర్యాపేట చరిత్రలోనే 500 మహిళలు పాల్గొన్నారని సూర్యపేట పట్టణంలో ప్రజలందరూ చర్చించుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ ముగ్గుల పోటీకి వచ్చిన మహిళలందరికీ వారు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అనంతరం గెలిచిన మహిళలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ నీరజ గౌడ్, జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య, ప్రధాన కార్యదర్శి మీరు అక్బర్ మైనార్టీ జిల్లా అధ్యక్షులు చాంద్ పాషా, సూర్యాపేట పట్టణ అధ్యక్షుడు కుంభం నాగరాజు, మాజీ కౌన్సిలర్ అన్నెపర్తి నాగరాజు, లింగస్వామి, సైదులు, ఆవుల అంజయ్య యాదవ్, మంజుల గౌడ్, వర్రే కవిత, నారాయణదాసు కవిత, సేవ్య నాయక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే దొంతి గ్రామంలో వివేకానంద జయంతి ఉత్సవాలు.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జనవరి 11: మెదక్ జిల్లా. శివంపేట మండలం దొంతి గ్రామంలో జాతీయ యువత దినోత్సవం సందర్భంగా వివేకానంద జయంతి ఉత్సవాలకు ముస్తాబైన వివేకానంద విగ్రహం దొంతి గ్రామపంచాయతీ గ్రామ సర్పంచ్, నీరుడి మౌనిక మురళీకృష్ణ, ఉప సర్పంచ్ భావన గారి శ్రీనివాస్, పాలకమండలి సభ్యులు, గ్రామ యువజన సంఘాల ఆధ్వర్యంలో వివేకానంద జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్నారు.




# ఏజెంట్లుగా మారిన వైద్యాశాఖ జిల్లా అధికారులు. "సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి"

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ)జనవరి11::మద్దూరు(దూల్మిట్ట) సిద్దిపేట జిల్లా, మద్దూరు మండల కేంద్రంలో ఆదివారం సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా, ఇట్టి సమావేశానికి ఆలేటి యాదగిరి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. భాగంగా వారు మాట్లాడుతు, చేర్యాల పట్టణ కేంద్రానికి చెందిన హాస్పిటల్ డాక్టర్ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జెఏసి చైర్మన్ అని చెప్పుకుంటు గత కొంతకాలంగా చేర్యాల ప్రాంతంలో ఆర్.ఎం.పి డాక్టర్లు తన హాస్పిటల్ కు పెషేంట్లను పంపాలని అలా పంపని వారిపైకి జిల్లా వైద్యాధికారులను పురమాయించి వారిని వేధింపులకు గురి చేస్తున్నది నిజమని పల్లెల్లో పేదలకు వైద్య సేవలు అందిస్తున్న వారిపై వేధింపులకు గురి చేయడము పనికిమాలిన చర్య అని వారి రాక్షసత్వానికి నిదర్శనమని అన్నారు. పేద ప్రజల రక్త మాంసాలతో వ్యాపారం చేస్తూ ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్న వారికి జిల్లా వైద్యశాఖ అధికారులు ఏజెంట్లుగా మారి వైద్య శాఖను భ్రష్టు పట్టిస్తూ కోట్ల రూపాయల వ్యాపారానికి సహకరిస్తున్నారని ప్రభుత్వ వైద్య రంగాన్ని నీరుగారుస్తున్నారని తెలిపారు. ఈ ప్రాంతంలో పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందాలని ప్రభుత్వ ఆస్పిటల్ లను ఏర్పాటు చేయాలని దశాబ్ద కాలంగా సిపిఎం పార్టీ అనేక ఉద్యమాలుపోరాటాలు చేసిందని తెలిపారు. చేర్యాలకు అనేకమంది డాక్టర్లు వచ్చి ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందించారని అలాంటి డాక్టర్లందర్నీ ఈ ప్రాంత ప్రజలు రాజకీయ నాయకులు అక్కున చేర్చుకున్నారని ఇప్పటికీ ఆ డాక్టర్ల పేర్లు చిరస్థాయిగా ఈ ప్రాంత ప్రజల గుండెల్లో నిలిచిపోయాయని కేవలం డాక్టర్ వచ్చిన తరువాత తాను అనవసర రాజకీయాలు చేస్తూ వైద్య సిబ్బందిని వైద్యులను ఇబ్బందులకు గురి చేస్తూ వైద్య రంగానికి మచ్చ తెచ్చే విధంగా తన వ్యవహార శైలి ఉందని ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలని వారి సేవలు ప్రజలకు ఉపయోగపడాలని వైద్యాధికారులు తనకు ఏజెంట్గా వ్యవహరించడం మానుకోవాలని లేని పక్షంలో ఈ ప్రాంత ప్రజల తోటి తగిన గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అల్ధ రమేష్,నారదాసు కనకయ్య, ఇరుమల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం12
జనవరి2026



# అశేష భక్త జన సందోహం నడుమ సాగిన కూడార్తె ఉత్సవం

ప్రజా గొంతుక న్యూస్, జనవరి 11)సూర్యాపేట: స్థానిక జిల్లా కేంద్రంలోని శ్రీ విజయాంజనేయ స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా ఆదివారం కూడార్తె కార్యక్రమం అర్చకులు మరింగంటి వరదాచార్యులు ఘనంగా నిర్వహించారు. 108 గంగాళంలతో గోదారంగనాయక స్వాములకు పాయస నివేదన చేశారు. భక్తుల కోలాహలం నడుమ కూడార్తె పాయస నివేదన కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సహాయ అర్చకులు ముడుంబై రఘువరన్ ఆచార్యులు ఆలయ ట్రస్టీ ఛైర్మెన్ కొప్పుల కరుణాకర్ రెడ్డి, కమిటీ అధ్యక్షుడు మండల్ రెడ్డి వెంకట్ రెడ్డి కమిటీ గౌరవ సలహా దారులు కీసర అంజన్ రెడ్డి, పోతుగంటి రామారావు, కొలిశెట్టి శ్రీకాంత్ ,భక్తులు పాల్గొన్నారు.

# విశ్వకర్మల సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాధె నవీన్): విశ్వకర్మల సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. వరంగల్ లోని కీర్తి గార్డెన్స్‌లో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం ఘనంగా జరిగింది. విశ్వకర్మ భగవాన్ పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇటీవల స్వర్గస్తులైన విశ్వబ్రాహ్మణులకు సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..విశ్వబ్రాహ్మణులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందజేస్తామని వివరించారు. విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్రోజు బిక్షపతి చారి మాట్లాడుతూ...విశ్వబ్రాహ్మణ కుల వృత్తులపై జరుగుతున్న దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. వృత్తి భద్రత కల్పించాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరారు. 50 సంవత్సరాలు నిండిన విశ్వబ్రాహ్మణులకు పెన్షన్ కల్పించాలన్నారు. విశ్వబ్రాహ్మణ వృత్తికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి,పాలక మండలి నియామకం చేయాలన్నారు. ప్రభుత్వం స్పందించకంటే ఉద్యమ బాట పెడతామనే హెచ్చరించారు. విశ్వబ్రాహ్మణ కులబంధువుల అభిప్రాయాలను సేకరించి,భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో విశ్వబ్రాహ్మణుల హక్కుల సాధన కోసం ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తూ,జాతి అభివృద్ధి దిశగా ముందుకు సాగుతామని ప్రకటించారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన అధ్యక్షులు అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సమావేశానికి హాజరైన మానుకోట మాజీ శాసనసభ్యులు బండి పుల్లయ్య,రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు నౌండ్ల సంతోష్ చారి,నందిపేట రవీంద్ర చారి,తల్లోజు చెన్నయ్య చారి,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శృంగారం భాస్కరాచారి,మాటూరు రమేష్ చారి(వరంగల్ జిల్లా)ములుగు జిల్లా మహిళా నాయకురాలు శ్రీమతి గుంటోజు పావని మేడారం సమ్మక్క సారవమ్మ జాతర కమిటీ డైరెక్టర్,శృంగారపు వెంకటేశ్వర చారి (హనుమకొండ)పాములపర్తి వేణుగోపాల చారి (కరీంనగర్)బండోజు ఉపేంద్ర చారి (మహబూబాబాద్)సతీష్ చారి(భూపాలపల్లి)రాజన్న చారి(ములుగు)సాయి అన్న శ్రీనివాస చారి(సిద్దిపేట)గోపాల చారి (సిరిసిల్ల)భీమోజు సురేంద్ర చారి (పెద్దపల్లి)మట్టల రమేష్ చారి(మంచిర్యాల)శ్రీరామోజు భాస్కరాచార్య(కొమురం భీం ఆసిఫాబాద్)భాష పెళ్లి రమేష్ చారి(మేడ్చల్)రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుగండ్లపల్లి లో సిఐటియు,ఆధ్వర్యంలో గ్రామ సమన్వయకమిటీ ఎన్నిక



సిఐటియు మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య. ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ: మర్రిగూడ మండలం తిరుగండ్లపల్లిగ్రామంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక రైతు వ్యవసాయ కూలీ ప్రజా వ్యతిరే క విధానాలను వ్యతిరేకిస్తూ సిఐటియు గ్రామ సమన్వయ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాయడమే కాక రాష్ట్రల హక్కులను హరిస్తూ చట్టాలను చేసింది ఒక వైపున ప్రజా సంక్షేమం వల్లిస్తూనే 11 సంవత్సరాల కాలంలో కార్పొరేట్ సంస్థలకు ధారధతం చేస్తుందని ఆయన అన్నారు 29.కార్మికచట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను హరిస్తూ కార్మికులకు నష్టం చేసే విధానం తీసుకురావడాని వ్యతిరేకిస్తున్నామని ఆయన అన్నారు వామపక్షాల పోరాట ఫలితంగా 2005లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి గ్యారంటీ చట్టం 2005లో రూపొందింది దీని ప్రకారం వ్యవసాయ కార్మికులకు సంవత్సరంలో వంద రోజులు పని కల్పించాలని ప్రస్తుతం రోజుకు 307 రూపాయలు ఇవ్వాలని దేశంలో మొత్తం 90% కేంద్ర ప్రభుత్వం 10% రాష్ట్రాలు భరించాలి అని చట్టం చేస్తే ఇప్పుడు నరేంద్ర మోడీ ప్రభుత్వం 60% కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ 40 శాతం రాష్ట్ర బడ్జెట్ ఇవ్వాలని కొత్త చట్టం తీసుకురావడం సరైంది కాదని ఆయన అన్నారు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి వికసిత. భారత.రాంజి అనే చట్టాన్ని తేవడం కార్మికులకు వ్యవసాయ కూలీలకు నష్టం చేసే పని అని ఆయన అన్నారు అట్లాగే కార్మికులకు వేతనాల కోడు 2019 ప్రకారం పారిశ్రామిక సంబంధాల కోడ్ కనీస వేతనాలు ఇవ్వకుండా తక్కువ వేతనాలతో పనులు చేయించుకోవడానికి వెసులుబాటు ఉంది ఇప్పటికే కనీస వేతనాలు కూడా లభించక కార్మికులు ఎంతో ఆందోళన చెందుతున్నారు అట్లాగే కార్మికులకు అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని వలసలు నివారించాలని అన్నారు రైతులకు కార్పొరేటు వ్యవస్థనే విత్తనాలు సప్లై చేయాలని ఆయన అనుకున్న రేటు ప్రకారంగా రైతులు విత్తనాలు తీసుకోవాలని చట్టాన్ని కూడా తీసుకురావడం సరైంది కాదని అని అన్నారు విద్యుత్ సవరణ బిల్లుల రద్దుకై జరిగే దేశవ్యాప్త ఉత్సవంలో ప్రజలంతా ఏకమై జనవరి 19న నల్లగొండ లోముగింపు సభకు ప్రజలంతా వేలాదిగా తరలిరావాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జాజాల అనిత. తాటిచెట్టి శ్రీదేవి. మాదుగుల పద్మ. ఐతపాక జంగయ్య ,కలకొండ సుజాత, పూలే అంజమ్మ,వ్యవసాయ కూలీలు రైతులు పగడాల మల్లమ్మ, అయిత పాక లచ్చయ్య, లచ్చువమ్మ తదితరులు పాల్గొన్నారు.



# గూడూరు పాలకమండలిని సన్మానించిన ముస్లింవ్యాపారవేత్తలు

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జనవరి 11: మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామపంచాయతీ నూతన పాలకవర్గాన్ని గూడూరుకు సంబంధించిన ముస్లిం వ్యాపారవేత్తలు ఖాదర్ చాంద్ పాషా, అఫ్జల్ జిలానిస్ సాబ్, అష్రఫ్ మక్సుద్, నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ బ్యాగరి నర్సయ్య, ఉప సర్పంచ్ కొత్తపేట వెంకటేష్,వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ జిన్నారం స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్,కొత్తపేట యాదాగౌడ్, మురళి, కాజా మియా, ఇబ్రహీం, బేగరీ సాయిలు, తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అసమానతలు రూపు మాపేది చదువు ఒక్కటే

సైంటిఫిక్ స్టడీ ఫోరమ్ (ఎస్ ఎస్ ఎఫ్)స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల సుమన్ ప్రజా గొంతుక ప్రతినిధి / వరంగల్ (జనవరి 11) :వరంగల్ లోని చింతల్ బిర్జి ఏరియా యందు మహిళా మహానుభావుల జయంతి ఉత్సావాలు సిపియుఐ, డిబిఎస్వి, టియుసిఐ, ఎస్ఎస్ఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో లో ఏర్పాటు చేయగ ఎస్ఎస్ఎఫ్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల సుమన్ పాల్గొని ప్రసంగించారుఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ సమాజం లోని అసమానతలు కేవలం చదువు త్వరనేఫ్ తొలగిపోతాయని, ముఖ్యంగా మహిళలు చదువు కొని చైతన్యశీ అవుతేనే మార్పు సాధ్యం అని భావించిన జోతి రావ్ పూలే, తన భార్య సావిత్రి బాయి పూలే ద్వారా మహిళలకు చదువు నేర్పుటకు పునాదులు వేసారని, అలా చదువు నేర్చుకున్న సావిత్రి బాయి పూలే మొదటి సారి మహిళల కోసం పాఠశాల ఏర్పాటు చేసి ద్వారా మహిళలకు విద్యను అందించిన మహిణియురాలు, మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే అన్నారునేటి తరం మహిళలు సావిత్రి బాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు కార్యక్రమం లో కేడల ప్రసాద్, గురిమిళ్ల రాజు గడ్డం శరత్, బుల్లెట్ వెంకన్న బి కే అన్న, వెన్నెల సంధ్య తదితరులు పాల్గొన్నారు.



# నార్సింగి శివాలయంలో పూజలు : బీజేపీ



తొలిదాడి కి 1000 ఏళ్ళు పూర్తి ప్రజగొంతుక (పాపన్నపేట, జనవరి 11) భాజపా పిలుపు మేరకు ఆదివారం పార్టీ మండల అధ్యక్షుడు వడ్ల సంతోష్ చారి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సోమనాథ్ స్వాభిమాన పర్వ్ 2026 కార్యక్రమంలో భాగంగా నార్సింగి గ్రామ శివారులో వెలిసిన శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమనాథ్ ఆలయం పై తొలిదాడి జరిగి 1000 ఏళ్ళు పూర్తయ్యాయని,ఘజనీ నుండి మొఘల్స్ వరకు ఆలయాన్ని ధ్వంసం చేసారని భాజపా శ్రేణులు మండిపడ్డారు. స్వాతంత్ర అనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆధ్వర్యంలో పునర్నిర్మాణం జరగాగ కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా వ్యతిరేకించారని విమర్శించారు. నరేంద్ర మోడీ హయాంలో ఆలయాల భద్రతకు పెద్ద పీట వేస్తూ రాబోయే తరాలకు ధర్మ సంస్థాపన వారసత్వంగా అందిస్తున్నారని నాయకులు పేర్కొన్నారు. ఈసందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కరణం పరిణితి సోమశేఖర్,జిల్లా నాయకులు బికొండ రాములు,శ్రీరామ్ నరేష్,మండల ప్రధాన కార్యదర్శులు లక్ష్మణరావు,నాగభూషణం ఉపాధ్యక్షుడు బొక్కల భాగేష్,ఓబీసీ మోర్చా నాయకులు వడ్ల భాగేష్ తదితరులు పాల్గొన్నారు.




# దహన సంస్కారాలలలో అన్ని తానైన గండూరి కృపాకర్

ప్రజా గొంతుక న్యూస్,(జనవరి 11)సూర్యాపేట: ప్రజలకు ఏ ఆపదొొచ్చిన ముందుండి అన్ని తానే నిలిచే ప్రజానాయకుడు గండూరి కృపాకర్. శనివారం కృష్ణానగర్ కాలనీ లో అద్దె ఇంటిలో ఉంటున్న ఆర్యవైశ్య సంతతికి చెందిన చెన్నూరు వెంకటేశ్వర్లు గుండెపోటుతో మరణించడంతో ఇంటి యజమాని దహన సంస్కారాలకు అనుమతి ఇవ్వక పోవడం తో బంధువులు,మిత్రులు గండూరి కృపాకర్ ను సంప్రదించగా ఆయన తన వార్డు ప్రజలకు ఉచితంగా ఏర్పాటుచేసిన తన వాటర్ ప్లాంట్ లో ఆశ్రయం ఇచ్చి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. ఆదివారం స్వయంగా పాడే మోసి దహన సంస్కారాలు పూర్తయ్యే వరకు ముందుండి తమ సేవలను అందించారు. ఎన్నికల సమయంలోనే ప్రజలను ఉపయోగించుకునే రాజకీయ నాయకులకు భిన్నంగా గత పది సంవత్సరాలుగా రాజకీయాలకు అతితంగా ప్రజలకు ఎన్నో సేవలు అందిస్తూ ముందు వరుసలో నిల్చున్నారు. నిజమైన ప్రజా నాయకుడు గండూరి కృపాకర్ అంటూ కొనియాడుతున్నారు. వీరు కులమతాలకతీతంగా ఏ పండుగలు జరిగిన, ఏవరికీ ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ ముందుకు వచ్చి తన సేవలు అందిస్తూ మన్ననలు పొందుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం మరణించిన వారినీ స్మశాన వాటికకు తీసుకపోవడానికి ఉచితంగా వైకుంఠ రథాలు ఏర్పాటు చేసినట్టుగానే సూర్యాపేటలో అద్దె ఇళ్లలో నివాసం ఉంటున్న వారి కుటుంబ సభ్యులలో ఎవరైనా మరణించినట్లయితే దాన సంస్కారాలు చేసుకోనే విధంగా ప్రభుత్వం వైకుంఠ భవనాలు నిర్మించాలని కోరారు..

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# రామగుండం నగర అభివృద్ధికి భారీ నిధులు

## పేదల జీవన ప్రమాణాలే లక్ష్యం










ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆదివారం రామగుండం నగరంలో ఆయన మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, దుద్దిల్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారు హర్క వేణుగోపాల్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్‌లతో కలిసి పర్యటించారు.నగరంలోని వివిధ డివిజన్లలో రూ. 80.52 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులు, టీయూఎఫ్ఐడీ ద్వారా రూ. 88.90 కోట్లతో తాగునీటి సరఫరా పైప్‌లైన్ నిర్మాణం, ఆర్అండ్‌బీ శాఖ ద్వారా రూ. 6.5 కోట్ల విలువైన రహదారి పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే 633 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు పంపిణీ చేసి, 494 ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ అందజేశారు.రామగుండం జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకుని పనిచేయడమే ప్రజాప్రతినిధుల ప్రధాన బాధ్యత అని అన్నారు. పేదల ఆత్మగౌరవాన్ని పెంచే దిశగా ప్రభుత్వం తొలి ఏడాదిలోనే రూ. 22,500 కోట్లతో 4.50 లక్షల ఇండ్లు మంజూరు చేసిందని తెలిపారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి నిధులు విడుదల చేస్తున్నామని, 96 లక్షల కుటుంబాలకు నెలకు 6 కిలోల సన్న బియ్యం ఉచితంగా అందిస్తున్నామని చెప్పారు. మహిళలకు వివరించారు.రామగుండం ప్రాంతానికి భావోద్వేగ సంబంధం ఉన్న థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌కు కేబినెట్ ఆమోదం లభించిందని, 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు. సింగరేణి సంస్థను కాపాడేలా రేర్ ఎర్త్ మైనింగ్‌లో భాగస్వామ్యం కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. సింగరేణి, జెన్‌కో, డిస్కం సిబ్బందితో పాటు ప్రభుత్వ ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా అమలు చేస్తామని తెలిపారు.మంత్రులు మాట్లాడుతూ పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా ఇళ్ల పంపిణీ చేస్తున్నామని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించి 1700కు పైగా కుటుంబాలకు ఇళ్ల పట్టాలు అందిస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, రామగుండాన్ని వ్యాపార, విద్యుత్, వైద్య కేంద్రంగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.



# నేడు అచ్చంపేటలో తెలంగాణ

## ఉద్యమకారుల రౌండ్ టేబుల్ సమావేశం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి /అచ్చంపేట :- తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుల సంక్షేమం కోసం తెలంగాణ ఉద్యమకారుల రౌండ్ టేబుల్ సమావేశం సోమవారం అచ్చంపేటలో నిర్వహించనున్నారు. ఈ సమావేశం ఉదయం 10 గంటలకు టీఎన్జీవో భవనంలో జరుగుతుందని తెలంగాణ జేఏసీ మీడియా ఇన్‌చార్జి మహబూబ్ అలీ తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారుల కోసం ఏర్పాటు చేయనున్న ఉద్యమకారుల వెల్ఫేర్ అసోసియేషన్ బోర్డు అంశం ప్రధాన అజెండాగా ఈ సమావేశంలో చర్చించనున్నారు. అలాగే ఉద్యమకారులకు ఇంటి స్థలాలు, పింఛన్లు, ఇతర సంక్షేమ పథకాల అమలుపై కూడా విస్తృతంగా చర్చ జరగనుంది. గత తెలంగాణ ఉద్యమంలో ఏడు మండలాల పరిధిలో ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుల వివరాలను స్పష్టంగా లిస్ట్ అవుట్ చేసి ప్రభుత్వానికి అందజేయాలనే లక్ష్యంతో ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేకంగా ఫోన్ ద్వారా ఆహ్వానం అందని వారు కూడా ఇదే అధికారిక ఆహ్వానంగా భావించి సమావేశానికి హాజరుకావాలని మహబూబ్ అలీ విజ్ఞప్తి చేశారు. ఉద్యమకారులంతా పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.




# రవీంద్ర భారతిలో ఘనంగా వడ్డే ఓబన్న 219వ జయంతి వేడుకలు

శేరిలింగంపల్లి ప్రతినిధి, జనవరి 11 (ప్రజాగొంతుక) : బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వడ్డెర జాతి వ్యక్తి ఓబన్న అని తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ అన్నారు. ఆదివారం తెలంగాణ బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న 219వ జయంతి వేడుకలు రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, ఫిషరీస్ కార్పొరేషన్ మెట్టు సాయి కుమార్, ఎంబీసీ కులాల కార్పొరేషన్ చైర్మన్ వడ్డే జైపాల్, బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాలా మాయాదేవి, తెలంగాణ వడ్డెర సంఘం (గన్నుదెబ్బ) రాష్ట్ర అధ్యక్షుడు ఎత్తరి అంతయ్య, పల్లపు సురేందర్ తదితరులు పాల్గొని వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# ముగ్గుల పోటీలలో పాల్గొన్న సాయిబాబా, నవత రెడ్డి



శేరిలింగంపల్లి ప్రతినిధి, జనవరి 11 (ప్రజాగొంతుక) : కొండాపూర్ డివిజన్ లోని ప్రేమ్‌నగర్ బీ బ్లాక్‌లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అల్లాఉద్దీన్ పటేల్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్, చందానగర్ డివిజన్ ల మాజీ కార్పొరేటర్లు, కొమిరిశెట్టి సాయిబాబా, బొబ్బ నవత రెడ్డిలు ముఖ్య అతిథిగా హాజరై పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మిద్దెల మల్లారెడ్డి, రవి యాదవ్, శ్రీనివాస్ గౌడ్, పార్నంది శ్రీకాంత్, షాంలెట్ శ్రీనివాస్, దారుగుపల్లి నరేష్, పెద్దగోని రమేష్ గౌడ్, చారి, లావణ్య, కమల, సరితా, సల్మాన్, శిరీన్ బేగం, దశరథ్, షబ్బీర్, మహబూబ్, కాలనీ వాసులు మహిళలు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ జడ్పీటిసి.



ప్రజా గొంతుక చేర్యాల : పట్టణంలోని వివిధ గ్రామాలకు చెందిన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మాజీ జెడ్పిటిసి కొమ్ము నర్సింగరావు ఆధ్వర్యంలో పంపిణి చేశారు. లబ్ధిదారుల్లో దేశపతి రమాదేవి 60‘000, యశీసాని కృష్ణమూర్తిసాని 60‘000, చెప్యాల సాయికుమార్ 60‘000, కర్రెడ్ల లక్ష్మారెడ్డి60‘000, పొన్నబోయిన బాలకృష్ణ 32500, మహమ్మద్ అంజుమం 32500, బుట్టి చైతన్య 25000, సర్వే ఎల్లవ్వ 25000, మహమ్మద్ తస్మా ఫాతిమ 22000, చెప్యాల సంతోష్8000, మాట్లా చంద్రయ్య 23500, చిట్యారి పద్మ 60000, కేశ బోయిన తిరుపతి 60000, మొత్తం 585000 పంపిణి చేశారు. ఈ సందర్భంగా కొమ్ము నర్సింగరావు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్లకు సహకరించిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కృషితో చెక్కులను అందజేయడం జరిగిందని తెలిపారు. వారందరికీ ధన్యవాదాలు తెలుపుతూ పేద ప్రజల అభ్యున్నతే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమనీ, ప్రజా పాలన వల్లనే అన్ని రంగాల్లో రాష్ట్రం ముందంజలో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పూర్మా ఆగం రెడ్డి, కాటం మల్లేశం, మంచల చిరంజీవులు, మహమ్మద్ ఖాజా, బుట్టి యాదగిరి, అయిత శ్రీనివాస్, తాటిపాముల పరశురాములు, తుమ్మ శ్రీనివాస్, శనిగారి బిక్షపతి, బుట్టి యాదగిరి, పిన్న మౌళి తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి.

ప్రజా గొంతుక చేర్యాల: క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఎస్ఐ నవీన్,ఆకునూరు గ్రామ సర్పంచ్ కొమ్ముర‌వి అన్నారు. మండలంలోని ఆకునూరు గ్రామ యువత ఆధ్వర్యంలో క్రికెట్ ప్రీమియర్ లీగ్ పోటీలను ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ఐ నవీన్, గ్రామ సర్పంచ్ కొమ్మురవి పాల్గొని జెండావిష్కరణ చేసి క్రీడను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని, క్రీడలు మంచి ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, దేహదారుడ్యానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని ఆటల్లో గెలుపోటలములు పట్టుంచుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని, క్రీడల వలన ఓర్పు, పట్టుదల, లక్ష్యం, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఎక్కువ సంఖ్యలో నిధులు కేటాయిస్తున్నారని సర్పంచ్ కొమ్మురవి స్పష్టం చేశారు. రానున్న ఒలింపిక్ క్రీడలలో రాష్ట్రానికి చెందిన క్రీడాకారులు పతకాలు సాధించి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుల రాజు గౌడ్, ఉప సర్పంచ్ కడారి పల్లవి భాస్కర్, రాంపూర్ సర్పంచ్ శెట్టే కొమురయ్య ఆత్మ కమిటీ డైరెక్టర్ జంబుల వెంకట్ రెడ్డి,బోయిని రాజు, వెలుగల రఘువిర్,కాంగ్రెస్ పార్టీ రాంపూర్ గ్రామశాఖ అధ్యక్షులు రంగు తిరుపతి గౌడ్,శేవల్లరాజయ్య, వార్డు సభ్యులు, మాజీ ఎంపీటీసీ పల్లె కనకయ్య,ఆకునూర్ గ్రామ యూత్ అధ్యక్షులు ఉడుత బాలరాజు, పౌడల హరితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నడిగడ్డయువతఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం తాటికుంట గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా బోయ రాజు, బోయ మునిస్వామి జ్ఞాపకార్థం వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ నడిగడ్డ యువత ఆధ్వర్యంలో ఈక్రికెట్ టోర్నీని ప్రారంభించారు. ఈ కార్యక్రమ ప్రారంభమునకు వచ్చేసిన ముఖ్య అతిథిగా జై నడిగడ్డ యువత మండల కన్వీనర్ మధుసూదన్ గౌడ్ మరియు సర్పం చ్ బోయ నరసింహులు. ఉప సర్పంచ్ వార్డు సభ్యులు తాటికుం ట గ్రామ ప్రజలు యువకులు కార్య కర్తలు మరియుపెద్ద ఎత్తున పాల్గొ ని క్రీడా వికాసాన్ని తెలియజేశారు.మొదటి బహుమతి ,15016 రెండవ బహుమతి 10016, డ్రెస్ దాత ఈ పెద్ద మధుసూదన్ గౌడ్ జై నడిగడ్డ యువత మండల కన్వీనర్..ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాటికుంట సర్పంచ్ బోయ నరసింహులు, మాజీ ఉప సర్పంచ్ ఈ. వీరేష్ గౌడ్ కుర్వ సోమన్న , తుంగ గజ్జెలిన్న, మినిగి మునిస్వామి, సుందర్ రాజు,8 వ వార్డు మెంబర్ మాల రాజు, డాక్టర్ మహేంద్ర గౌడ్‌జింకల రఘు, విఠలపురం తిమ్మన తప్పెట్ల మోర్స్ మోహన్ గౌడ్, కుర్తి రావులచెరువు పుణ్య మూర్తి పాల్గొ ని క్రీడస్ఫూర్తిని తెలియజేశారు.





# వారాహి కేఫ్ ను కేంద్రమంత్రి శ్రీ బండి సంజయ్ గారు ఘనంగా ప్రారంభోత్సవం చేశారు

ప్రజా గొంతుక కూకట్పల్లి ప్రతినిధి ఈ రోజు గాజుల రామారం మహాదేవపురంలో చెన్నమనేని స్రవంతి రావు గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వారాహి కేఫ్ ను కేంద్ర మంత్రి శ్రీ బండి సంజయ్ గారి చేతుల మీదగా ఘనంగా ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల జస్వంత్ రావు గారు,కూకట్పల్లి ఎమ్మెల్యే శ్రీ మాధవరం కృష్ణ రావు గారు,శ్రీ అంజిరెడ్డి గారు (మీాజ),శ్రీ కూన శ్రీశైలం గౌడ్ గారు,శ్రీ రవికుమార్ యాదవ్ గారు,మరియు దేశాల్ మిత్రమండలి సభ్యులు పాల్గొని,వారాహి కేఫ్ యాజమాన్యానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.



RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

సోమవారం12
జనవరి2026



## కాలనీ సమస్యలపై కార్పొరేటర్ ని కలిసిన కాలనీ వాసులు

శేరిలింగంపల్లి ప్రతినిది, జనవరి 11 (ప్రజాగొంతుక) : మియాపూర్ డివిజన్ మయూరి నగర్ కాలనీలోని పలు సమస్యలు, అభివృద్ధి పనులపై కాలనీ వాసులు మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో అసంపూర్తిగా మిగిలిన యూజీడీ పనులు, సీసీ రోడ్ల నిర్మాణం, మంజీర తాగునీటి వసతులపై చర్చించారు. దీనికి స్పందించిన కార్పొరేటర్, సంబంధిత అధికారులు, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో కాలనీలోని సమస్యలను దశలవారిగా పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కే.రామరాజు, సంక్షేమ సంఘం సభ్యులు హరికృష్ణ, కిషోర్, ప్రవీణ్ రెడ్డి, రమణ రెడ్డి, నాగరాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## వడ్డే ఓబన్న జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి, జనవరి 11 (ప్రజాగొంతుక) : వడ్డెరల ముద్దుబిడ్డ, స్వతంత్ర సమరయోధుడు రేనాటి వీరుడు వడ్డే ఓబన్న 219వ జయంతి సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని కేశవ నగర్‌లో నిర్వహించిన జయంతి వేడుకల్లో పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, సిపాయిల తిరుగుబాటుకు ముందే బ్రిటీష్ పాలకుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడిన తొలి విప్లవ వీరుడు వడ్డే ఓబన్న అని కొనియాడారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేపట్టిన సాయుధ పోరాటానికి సైన్యాధ్యక్షుడిగా కీలక పాత్ర పోషిస్తూ, వడ్డెర్లు, బోయలు, చెంచులతో కూడిన సుమారు 10 వేల మంది సైన్యాన్ని సమీకరించి బ్రిటీష్ సైన్యంతో వీరోచితంగా పోరాడారని తెలిపారు.1807 జనవరి 11న కర్నూలు జిల్లా రేనాటి ప్రాంతంలో వడ్డెర కులంలో జన్మించిన వడ్డే ఓబన్న, దక్షిణ భారతదేశంలో బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా మొట్టమొదటి స్వాతంత్ర్య పోరాటానికి నాంది పలికారని పేర్కొన్నారు. ఆయన త్యాగాలు, పోరాట జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని, ఆయన సేవలను భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



## ఇస్రోజీవాడి నూతన పాలకవర్గానికి అపూర్వ గౌరవం

గ్రామ సంఘం సభ్యులు వో బి సిఏల సభ్యుల ఆధ్వర్యంలో ఘన సన్మానముకామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్ కామారెడ్డి మండలంలోని ఇస్రోజీవాడి గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు పాలకవర్గ సభ్యులకు గ్రామ సంఘం ఓవో బి సభ్యులు సిఏ లు ఘనంగా సన్మానించారు గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా పనిచేయాలని ఆకాంక్షిస్తూ ఈ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ చిందం మల్లేష్ ఉప సర్పంచ్ సిద్ధం స్వామి వార్డు సభ్యులు షేక్ అజిత్ మల్లీ మనవ మోహన్ రావు సంతోష్ లక్ష్మి బాలమణి సావిత్రి నవీన్ ప్రణీత్ లను శాలువులతో సత్కరించి పుష్పగుచ్చాలు అందజేశారు ప్రజల ఆశీర్వాదంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరుతూ గ్రామ సంఘ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు గ్రామ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందిని కూడా ఈ సందర్భంగా ప్రత్యేకంగా సన్మానించడం విశేషం గ్రామ పరిపాలన సాగేందుకు వారి సేవలు అమూల్యమని గ్రామ సంఘం నాయకులు ప్రశంసించారు ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం సి సి గంగారెడ్డిగ్రామ సంఘ వో బి వివోఏలు శివకుమార్ భాగ్యలక్ష్మి గ్రామ సంఘం అధ్యక్షులు కవిత శోభ రాణి నిలవ సుకన్య వాణి తదితరులు పాల్గొన్నారు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు హాజరై నూతన పాలకవర్గానికి మద్దతు ప్రకటించారు సన్మాన కార్యక్రమంలో సర్పంచ్ చిందం మల్లేష్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు నమ్మకాన్ని వృధా చేయకుండా అభివృద్ధి సంక్షేమ లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు తాగునీరు రోడ్లు పారిశుద్ధం విద్య ఆరోగ్యం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇచ్చి ఇస్రోజీవాడి నీ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని అన్నారు ఉప సర్పంచ్ సిద్ధం స్వామి మాట్లాడుతూ పాలకవర్గం సమిష్టిగా పనిచేసే ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతామని భరోసా ఇచ్చారు గ్రామ సంఘం సభ్యులు మాట్లాడుతూ నూతనా పాలకవర్గంతో సమన్వయం చేసుకొని గ్రామ సంక్షేమ కార్యక్రమాలు మరింత ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని వారు తెలిపారు ఈ సన్మాన కార్యక్రమం గ్రామంలో పండగ వాతావరణాన్ని తలపిస్తూ అంగరంగ వైభవంగా జరిగింది



## మెదక్ జిల్లా సమక్షంలో కొమురవెల్లి ఆలయ చైర్మన్, డైరెక్టర్లకు ఘనంగా సన్మానం.

ప్రజా గొంతుక కొమురవెల్లి : తెలంగాణ అర్చక సమైక్య ఉమ్మడి మెదక్ జిల్లా వారు కొమురవెల్లి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కొమురవెల్లి ఆలయ చైర్మన్, డైరెక్టర్లకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సమావేశంలో చైర్మన్ గంగం నర్సిరెడ్డి మాట్లాడుతూ అర్చకులు చేసిన సన్మానం దైవ కార్యంగా భావిస్తూ భవిష్యత్తులో అందరి సహకారంతో ఆలయాన్ని మరింత తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ సమావేశం అనంతరం చైర్మన్ ఆలయంలోని అధికారులు, ఆలయ పారిశుద్ధ్య కార్మికులతో సమావేశం ఏర్పాటు చేసి రానున్న జాతర సమయంలో ఆలయ ప్రాంగణం ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చక సంఘ జేఏసీ నాయకులు, అధికారులు, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.



## పెద్దపల్లిలో ఐడిఓసి భవనంలో వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి పట్టణంలోని ఐడిఓసి భవనం మీటింగ్ హాల్‌లో వడ్డే ఓబన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో కమ్యూనిటీ సభ్యులు హాజరై, ఓబన్న జీవితం, ఆయన చేసిన సామాజిక సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో ఎబిసిడిఓ, హెచ్‌డబ్ల్యుఓలు, వివిధ శాఖల కార్యాలయ సిబ్బంది పాల్గొని జయంతి వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వడ్డే ఓబన్న సమాజ అభ్యున్నతికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ముఖ్యంగా పేద, వెనుకబడిన వర్గాల కోసం ఆయన చూపిన అంకితభావం నేటి తరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. సమానత్వం, న్యాయం, సామాజిక బాధ్యత అనే విలువలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో పాటించాలని సూచించారు.కార్యక్రమంలో ముందుగా ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలు నిర్వహించారు. ప్రభుత్వ అధికారులు మాట్లాడుతూ ఇలాంటి జయంతి వేడుకలు యువతలో చైతన్యం పెంపొందిస్తాయని, చరిత్రలోని మహానుభావుల త్యాగాలను గుర్తుచేస్తాయని తెలిపారు. చివరగా అందరూ కలిసి జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.




## నేతోనిపల్లి గ్రామంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం

– ప్రభుత్వ మల్దకల్ జూనియర్ కళాశాల విద్యార్థులు జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం నేతోనిపల్లి గ్రామంలో ప్రభుత్వ పథకాల లబ్ధి పై ఎన్ఎ స్ఎస్ వాలంటీర్ల మరియు సర్వే ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1 నేతోని పల్లి గ్రామంలో యూనిట్-2 నేతోనిపల్లి తండా లో కొనసాగుతున్న ప్రత్యేక శీతకాలశిబిరం3వరోజులోభాగంగావాలంటీర్స్ ఇంకుడు గుంతలు,మరుగుదొడ్ల వాడకం పైన అవగాహన ర్యాలీ నిర్వ హించారు. తదుపరి శ్రమదా నం చేసి అనంతరం ప్రభుత్వ పథకాల ఏ విధంగా అందుతు న్నాయి మరియు లబ్ధి దారు లపైన సర్వే చేయడం జరిగింది.ఈ సర్వే రిపోర్ట్ ను క్రోడీకరించి జిల్లా యంత్రా గానికి ఇవ్వనున్నట్లు ప్రోగ్రామ్ ఆఫీసర్స్ రామాంజనేయులు గౌడ్,భాగ్యలక్ష్మి తెలిపారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ పద్మ వెంకటేష్ నాయక్ మరియు గ్రామ యువత పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం వితరణ.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ)జనవరి11::మద్దూరు(దూల్మిట్ట) సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలం, గాగిళ్ళాపూర్ గ్రామానికి చెందిన కొడిదల శ్రీకాంత్ ఇటివలే మృతి చెందడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న గాగిళ్ళాపూర్ గ్రామ సర్పంచ్ ఇట్టబోయిన కనకచంద్రం ఆదివారం మృతుని స్వగృహానికి చేరుకుని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తమవంతు ఆర్థిక సహాయంగా 50 కిలోల బియ్యం మృతిని కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతు, శ్రీకాంత్ మృతి ఆ కుటుంబానికి తీరని లోటు అని, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్న అన్నారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకోజు శ్రీశైలం, చింతల శ్రీనివాస్, మేక శ్రీనివాస్, శ్రీరాముల వెంకటేష్, కొడిదల రాజు, కొడిదల ఎల్లయ్య, తదితరులు ఉన్నారు.



## జన సేవాదళ్ శిక్షణ తరగతుల్లో చేర్యాల ప్రాంత నాయకులు

ప్రజా గొంతుక చేర్యాల : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో జరుగుతున్న సిపిఐ జనసేవా దళ్ శిక్షణ తరగతులకు చేర్యాల ప్రాంత నాయకులు హాజరై శిక్షణ పొందుతున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ "భారత గడ్డపై వందేళ్లు" పూర్తి చేసుకున్న సందర్భంగా శత జయంతి ఉత్సవాల ముగింపు సభ ఈనెల 18న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు 40 దేశాల ప్రతినిధులు హాజరవుతున్నారని, రాష్ట్రం నుండి 5 లక్షల మంది కమ్యూనిస్టు కార్యకర్తలు పాల్గొనున్నట్లు తెలిపారు. యువతలో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం, మానసిక పరివర్తన అవసరమని అన్నారు. జనసేవా దళ్ ప్రజలకు రక్షణగా ఉంటుందని విపత్కర పరిస్థితిలో పేద ప్రజలకు అండగా ఉంటూ ఎంతో ఆసరాగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## కన్నుల పండుగగా కూడార్రై మహోత్సవం

గార్ల బయ్యారం ప్రజా గొంతుక ప్రతినిధి జనవరి 11

గార్ల మండల కేంద్రంలోని స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా ఆదివారం స్వామివారికి గోదాదేవి అమ్మవారికి దివ్య పాయసాన్ని గంగాలాలతో నివేదించి గోవిందా నామస్మరణతో కూడార్రై పాశురాన్ని విన్నవించి దివ్య పాయసాన్ని భక్తులకు అందజేశారు 30 పాశురాలుతో స్తుతిస్తూ అమ్మవారికి 108 గంగా ల సమర్పించిన దాత రంగారావు తరంగణి దంపతులు వేమిశెట్టి శ్రీనివాస్ కవిత పుల్లగండం వేణు కవిత పుల్లగడం సతీష్ ఉమా పుల్లగణం విద్యాసాగర్ ఉమా లింగాల లావణ్య చందా రేవతి చందా మహేశ్వర రావు పరుచూరి కుటుంబరావు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఉత్సాహంగా ప్రారంభమైన పెండ్లి క్రికెట్ టోర్నమెంట్







**ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ రాయికల్** మండలంలోని రామాజీపేట గ్రామంలోని యువత వ్యాయామ ఉపాధ్యాయుడు ద్యాగ నాగరాజు కలిసి, సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడానికి ముందుకు రాగా రామాజీపేట యువజన నాయకులు ఇందులో పాల్గొనే నాలుగు జట్లకు గ్రామ ఉపసర్పంచి సుధీర్ రెడ్డి, బోయిని నరేందర్, దుగ్యాల లక్ష్మీపతిరావు, పెండల నరేష్, టీం సభ్యులకు జెర్సీలు అందజేశారు. క్రీడా సామాగ్రి కోసం దీకొండ విష్ణువర్ధన్ రావు, గొల్లపల్లి మనోహర్, గోనె విష్ణు, కోల రాజు, సుకుమార్ రెడ్డి, ఎట్టెం చిన్నయ్య, ఆకుల సత్యం, సూర విజయ్, ఉంగరాల రాజేష్ గ్రామ కార్యదర్శి మహేష్ తమ వంతు ప్రోత్సాహం అందజేయగా, ఈ క్రికెట్ టోర్నమెంట్ ని గ్రామ సర్పంచ్ బెజ్జంకి మోహన్ ఉపసర్పంచ్ యుద్ధం సుధీర్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ హరీష్ గ్రామ యువజన నాయకులు మరియు క్రీడాకాలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోహన్ మాట్లాడుతూ క్రీడలలో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని, టోర్నమెంట్ బహుమతుల కొరకు పదివేల రూపాయలను నిర్వాహకులకు అందజేశారు. ఉప సర్పంచ్ సుధీర్ రెడ్డి మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా క్రీడల్లో పాల్గొంటూ మానసిక ఉల్లాసంతో క్రీడల్లో పాల్గొనాలని అన్నారు. టోర్నమెంట్ నిర్వహణ కొరకు ముందుకు వచ్చిన దాతలు అందరికీ ధన్యవాదాలు అని నిర్వాహకుడు ధ్యాగ నాగరాజు అన్నారు.

### భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం ఇస్కాఫ్ ఐ ఎస్ సి యు ఎఫ్ తెలంగాణ

# రాష్ట్ర నూతన కమిటీ ఎన్నిక






**ప్రజా గొంతుక ప్రతినిధి ఖమ్మం** హైదరాబాద్ లోని టూరిజం ప్లాజా లో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఖమ్మం జిల్లాకు చెందిన హైకోర్టు న్యాయవాది కడారి ప్రభాకర్ రావు రాష్ట్ర అధ్యక్షులుగా, కోశాధికారిగా విజయలక్ష్మి, కార్యదర్శులుగా పరిష పుల్లయ్య, బొమ్మెర రామ్మూర్తి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కొలికొండ శరత్ బాబు, కల్చరల్ కన్వీనర్ పమ్మి రవి, ఖమ్మం గర్జన, మహిళా ప్రతినిధిగా పోతుల రూపిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ప్రపంచ దేశాలలోని వివిధ సంస్కృతులు ఆచార సాంప్రదాయాలు కలిగిన ప్రజల మధ్య సహకారాన్ని స్నేహాన్ని నెలకొల్పటమే ఈ సంస్థ లక్ష్యమని వక్తలు పేర్కొన్నారు. ముఖ్యఅతిథిగా హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి శ్రీమతి రాధా రాణి ప్రస్తుత పరిస్థితుల్లో ప్రపంచశాంతి చాలా అత్యవసరమని ప్రపంచ శాంతికోసం పాటుపడాలని పిలుపునిచ్చారు . మాజీ పార్లమెంట్ సభ్యులు అజీజ్ పాషా మాట్లాడుతూ ఐ ఎస్ సి యు ఎఫ్ చరిత్రను వివరిస్తూ దాన్ని బలోపేతం చేయాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. ఫిబ్రవరి 19 20 తేదీలో చెన్నైలో జరిగే ఐ ఎస్ సి యు ఎఫ్ జాతీయ మహాసభలో పాల్గొనీ జయప్రదం చేయాలని కోరారు.

ఈ మహాసభలో తెలంగాణ లోని వివిధ జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆర్ వి ఫౌండేషన్ ద్వారా విజేత లకు నగదు అందించిన తుంగతుర్తి రవి



**మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి** గ్రేటర్ హైదరాబాద్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పీర్జాదిగూడ, మేడిపల్లి డివిజన్లలో ఆర్ వి ఫౌండేషన్ చైర్మన్, పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మేడ్చల్ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, బోడుప్పల్ మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మారెడ్డి, బుక్య సుమన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, బండి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాలని, సంక్రాంతి పర్వదినాన్ని ప్రతిబింబించే విధంగా, కాంగ్రెస్ పార్టీ యొక్క సంక్షేమ పథకాలను వివరిస్తూ మహిళలు వేసిన రంగురంగుల ముగ్గులు విశేషంగా ఆకట్టుకున్నాయి. సంక్రాంతి పండుగ 2 రోజులు ముందుగానే వచ్చిందా! అనే అంతలా గొబ్బెమ్మలతో నిండిన రంగవల్లులు ఆహుతులను అలరించాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ సంక్రాంతి వంటి సంప్రదాయ పండుగలు, మన సంస్కృతిని కాపాడుతూ, సమాజంలో ఐక్యతను, మహిళల సృజనాత్మకతకు ముగ్గుల పోటీలు వేదికగా నిలుస్తాయని, ఆర్ వి ఫౌండేషన్ ద్వారా తుంగతుర్తి రవి చలివేంద్రాల ఏర్పాటు, రక్తదాన శిబిరాలు, ఉచిత వైద్య శిబిరాల వంటి సేవా కార్యక్రమాలతో పాటు ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ ముగ్గుల పోటీలలో సుమారు 300 మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో ఆకర్షణీయంగా, సృజనాత్మకంగా ముగ్గులు వేసిన వారికి యామిని ప్రథమ బహుమతి 12000 విష్ణుపురి కాలనీ,మౌనిక ద్వితీయ బహుమతి 6000, సబిత తృతీయ బహుమతి 3000, జ్ఞాపికలతో పాటు నగదు బహుమతిని కూడా అందించారు. అదేవిధంగా పోటీలలో పాల్గొన్న మహిళలు అందరిని సన్మానించి జ్ఞాపికలను మరియు మలబార్ గోల్డ్ &డైమండ్స్ వారు కూడా ఈ ముగ్గుల పోటీలో పాల్గొన్న వారికి బహుమతులు అందించారు. అనంతరం తుంగతుర్తి రవి మాట్లాడుతూ ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలకు, ముఖ్య అతిథులుగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యక్రమం విజయవంతం కావడంలో కృషిచేసిన పార్టీ శ్రేణులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జంగాచారి,సురేందర్ రెడ్డి,బండి శ్రీరాములు, రమేష్,నగేష్,చంద్రిక పవన్ గౌడ్, మజర్,కాటపాక కుమార్,సునీల్,సవిత,రవళి,సాయి,ఉమేష్, వెంకటేశ్ గౌడ్,శరత్ గౌడ్,మహిళా నాయకులు అరుణ,అంజమ్మ మరియు వివిధ కాలనీల అధ్యక్షులు, కాలనీల ప్రజలు, యువత తదితరులు పాల్గొన్నారు.





### గుండ్లపల్లి సర్పంచ్ని సన్మానించిన రాష్ట్ర యాదవ

# సంఘం నాయకులు.

**శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జనవరి 11:**జూబ్లీహిల్స్ శాసనసభ్యులు నవీన్ యాదవ్ మరియు తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షుడు భూమన్న పిలుపు మేరకు ఆదివారం రోజున గుండ్లపల్లి సర్పంచ్ పెంజర్ల మమత నర్సింహ గారికి అప్పిగూడ హైదరాబాద్ నందు సన్మానం కార్యక్రమంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ తెలంగాణ సర్పంచ్ లా ఫోరం అధ్యక్షుడు భూమన్న, సికింద్రాబాద్ శాసనసభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్, రాజ్యసభ సభ్యుడు బడుగు లింగన్న యాదవ్,నల్గొండ మాజీ ఎంపీ గడ్డం శ్రీనివాస్ యాదవ్ మరియు తెలంగాణ ప్రశ్నించే గొంతు పృథ్వి అన్న చేతుల మీదుగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన గుండ్లపల్లి గ్రామస్తులు చిట్టబోయిన శ్రీనివాస్ యాదవ్,నక్కలపల్లి మల్లేష్ యాదవ్, పెంజర్ల యాదగిరి యాదవ్,పెంజర్ల ఆనంద్ యాదవ్, అగ్రహారం ఎల్లయ్య యాదవ్,చిట్టబోయిన మల్లేష్ యాదవ్, కొలుగూరి నరసింహ పాల్గొనడం జరిగింది.

### ఓగులాపూర్ లో శివాజీ విగ్రహ ఏర్పాటుకు విరాళం

# అందించిన బజరంగ్ సేన యూత్

**ప్రజా గొంతుక/మల్యాలజగిత్యాల** జిల్లా మల్యాల మండలం ఓగులాపూర్ గ్రామంలో లో నూతనంగా ఏర్పాటు చేయనున్న ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం కోసం బజరంగ్ సేన యూత్ ముత్యంపేట తమ వంతు సహాయంగా పది వేల రూపాయలు విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యూత్ వ్యవస్థాపకులు నేరెళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ దేశభక్తికి, పౌరుషానికి ప్రతీక అయిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు తమ వంతు సహకారం అందించడం సంతోషంగా ఉందని తెలిపారు. యువత శివాజీని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఆకాంక్షించారు.



# మల్యాల మండలలో ని అంబేద్కర్ యువజన సంఘ ఎన్నిక



ప్రజా గొంతుక / మల్యాల జనవరి 11మల్యాల మండలం అంబేద్కర్ యువజన సంఘ మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది గౌరవ అధ్యక్షులుగా నక్క రాజయ్య. అధ్యక్షులుగా పూడూరి గంగసామి. ఉపాధ్యక్షులు నక్క సురేష్. వంశీ వర్ధన్. ప్రధాన కార్యదర్శి ముద్ద మల్ల స్వామి. సంయుక్త కార్యదర్శి ఆకుల బాబయ్య.కాంపల్లి శేఖర్. కోశాధికారి మాకుగుల వెంకటస్వామి. సలహాదారులు శనిగరపు తిరుపతి. ముద్దమల్ల శంకర్. ఆర్గనైజింగ్ సెక్రెటరీ గుడిసె రవి. లీగల్ అడ్వైజర్ బొల్లి కిషన్ ఈ కార్యక్రమంలో యువజన సంఘ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు